రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

### అవుశాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై

# కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపడుతున్న వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని పంచాయతీ వార్డు సభ్యులు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కళాశాల ఆవరణలో దాదాపు నాలుగు వేల గజాలలో నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. నిర్మాణ పనులకు అటు హెచ్‌ఎండీఏ నుండి గాని ఇటు పంచాయతీ నుండి గాని అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపట్టినట్లు ఫిర్యాదులో తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి సదరు కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్‌తో పాటు వార్డు సభ్యులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నట్లు తెలిపారు.


శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పేదలు ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేసిన జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, పాల్గొన్న నాయకులు

# పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, స్థలాల పట్టాలు ఇవ్వాలి

**-మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్**

**-శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**

**శామీర్‌పేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**
పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా రైతుసంఘం అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మా ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలు ప్రభుత్వానికి ధరఖాస్తులు చేసుకున్న అందరికి వెంటనే డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, లేదా ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో సాధ్యం కాని హామీలు ఇచ్చి పేదల నుంచి ఓట్లు దండుకున్నట్లు అధికారం చేపట్టాక పేదల సమస్యలను వాటి పంపిణీని మరిచిందని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లు ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు ఆయన విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకుంటే అధికార పార్టీ ఎమ్మెల్యేల అనుచరులకు, పార్టీ కార్యకర్తలకు చాలా మందికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు లబ్ధి జరిగినట్లు ఆయన ఆరోపించారు. పేద ప్రజల ప్రధాన సమస్యలు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాల పట్టాలు అని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే మాత్రం సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుసంఘం సీనియర్ నాయకులు సిహెచ్ దశరథ, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మా, మండల నాయకులు అనిత, కె.కుమార్, జీవన్ ప్రధాన్, రాజన్, జి.అంజమ్మ, పి.మాణిక్యం, సబిత, దాసు, టి.శ్యామల, ఎం.స్వప్న. జి.వాణి, ఎండి సమీనా, జగదీశ్వరి, పాల్గొన్నారు.

# షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ


మాట్లాడుతున్న హోంమంత్రి, అభివాదం చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :** జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో 313 మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కులను 80 మంది వికలాంగులకు బ్యాటరీ వాహనాలు, 180 మంది మహిళలకు కుట్టుమిషన్లు హోం మంత్రి మహమూద్ అలీతో కలిసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హోం శాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని మరొక సారి ఆశీర్వదించాలని కోరారు. 14 ఏళ్ల పోరాటం చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారన్నారు. నేడు దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపారన్నారు. నాడు రైతు ఆత్మహత్యలతో కరెంటు రాక, కరువుతో అన్ని రంగాల్లో వెనుకబడిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఏం చేస్తారని ఢిల్లీలో పలువురు నేతలు అడుగుతుంటే బంగారు తెలంగాణ నిర్మిస్తామని ఆనాడే కేసీఆర్ చెప్పారని నేడు ఆ మేరకు పనిచేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. 47 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్న ఘనత, విద్యారంగంలో కూడా సమూల మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో నేడు విద్య శృఖలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కార్పోరేట్‌కు మించి నేడు ప్రభుత్వ బడులు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. కేసీఆర్ ని మించిన నేతలు లేరని, సరిరారని అన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆదరాభిమానాలు ఎప్పటికి కేసీఆర్ గారి ప్రభుత్వానికి ఉండాలన్నారు. బీఆర్‌ఎస్‌కు మిత్రపక్షంగా ఉన్న ఎంఐఎం పార్టీతో కలిసి జల్‌పల్లి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణరాష్ట్రంలో అన్ని మతాలు, కులాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. గృహ లక్ష్మీ కింద అర్హులైన లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. స్వంత జాగా ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.3లక్షల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... 100 కోట్లతో జల్ పల్లి మున్సిపల్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో 25 కోట్లకు సంబంధించి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయా కాలనీల్లో సంబంధించి త్వరలో పనులు ప్రారంభించన్నుట్లు తెలిపారు. ఆయా కాలనీల్లో తాగునీరు, డ్రైనేజీ లైట్లు లాంటి కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పహాడి షరీఫ్‌లో గల దర్గా ర్యాంప్ రోడ్డు పనులకు 5 కోట్ల నిధులతో దర్గా పైకి రోడ్డు, పార్కింగ్ వసతులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో హోం మంత్రి మహమూద్ అలీ మహేశ్వరంలో డీసీపీ, ఏసీపీ ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయాలు ఏర్పాటు చేసారన్నారు. డీసీపీ కార్యాలయంకు 3 ఎకరాల భూమి కేటాయించినట్లు, భవన నిర్మాణానికి డబ్బులు మంజూరు చేయాలన్నారు. హోంమంత్రిగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి సన్నిహితులుగా ఉద్యమ కాలం నుంచి మహబూబ్‌అలీ ఉంటున్న సామాన్యులుగా అందరితో కలిసిపోయి పనిచేస్తూ ఎంత ఎదిగిన ఒదిగి ఉంటారన్నారు. ముఖ్య


కార్యక్రమానికి హాజరైన మహిళలు.

మంత్రి కేసీఆర్ షాదిముబారక్, కళ్యాణలక్ష్మీ పథకాల ద్వార సహాయం అందిస్తూ పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నారన్నారు. 5 ఏళ్లలో 61 కోట్ల రూపాయలు మహేశ్వరం నియోజకవర్గంలో అందించటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగుల పెన్షన్ 4 వేలకు పెంచి అండగా నిలిచారన్నారు. నేడు బ్యాటరీ వాహనాలు అందిస్తున్నాం అన్నారు. పనిచేసే వారిని గుర్తించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వెంటే నడవాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అమలుకు నోచుకోని హామీలు ఇవ్వవద్దన్నారు. జాతీయ పార్టీలుగా చెప్పుకొనే వారు రాష్ట్రానికి ఒక మ్యానిఫెస్టో పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. ముందు బీజేపీ, కాంరగెస్ పార్టీలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఇంతియాజ్ హుస్సేన్, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం పేదలకు వరం : మంత్రి మల్లారెడ్డి

**-కలెక్టరేట్‌లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 20, ప్రభాతవార్త**
గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరం అని, పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని తెచ్చిందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ మండలాల, మున్సిపాల్టీలకు సంబంధించి గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరు ఉత్తర్వు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పేదలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే సిఎం కెసిఆర్ గృహలక్ష్మి పథకంను తీసుకవచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇళ్లు లేని వారికి, ఖాళీ స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేందుకు 3లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం సిఎం కృషి చేస్తున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఖాళీ స్థలం, ప్లాట్ ఉన్న వారికి మంజూరు చేయటం జరుగుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో మూడు వేల ఇళ్లకు మంజూరు లభించినట్లు తెలిపారు. మొదటి విడతగ 800మంది లబ్దిదారులకు ఉత్తర్వుల పత్రాలను అందజేశామన్నారు. రాని వారు నిరాశ పడవద్దని, మిగతా వారికి కూడ ఖాళీ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం చేసుకునే వారికి గృహలక్ష్మి పథకం అందుతుందని మంత్రి హామీ ఇచ్చారు. వారం రోజుల్లోనే రెండవ, మూడవ విడతల్లో లబ్దిదారులకు అందించటం జరుగుతుందన్నారు. కొన్ని నిబంధనలు ఉన్నందున ఈ విషయంపై సిఎంతో మాట్లాడినట్లు ఆయన వివరించారు. పేద వారికి సొంత ఇంటి కళను నెరవేర్చటానికి నిజం చేయటానికి గృహలక్ష్మిని అందించనున్నట్లు, గృహలక్ష్మి పత్రాలు అందుకున్న లబ్దిదారులకు బ్యాంకు ఖాతాలో ఆర్థిక సహాయం రూపాయలు జమకానున్నట్లు మంత్రి మల్లారెడ్డి వివరించారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కౌన్సిలర్లు, చైర్మన్లు, మేయర్లు సహకరించాలన్నారు. గృహలక్ష్మి కింద లబ్ది పొందటానికి లబ్దిదారుల వివరాలను అధికారులను అందజేయాలన్నారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. గృహలక్ష్మి పథకం లబ్దిదారులకు నిధులు మంజూరు కావటం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌మూర్తి, మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, తహసీల్దార్లు సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు

# అయిల్ ఫామ్ సాగుకు రైతులను ప్రోత్సహించాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**వికారాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**
జిల్లాలో అ ఌవైన వాతావరణం ఉన్నందున రైతులను ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఆయిల్ ఫామ్ సాగుపై ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ, హెల్తీ హార్డ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యామ్నాయ పంటల్లో భాగంగా రైతులను ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లాకు నిర్దేశించిన 3 వేల ఎకరాల ఆయిల్ పామ్ సాగును 6 వేల ఎకరాల సాగుకు విస్తరించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలపై కిందిస్థాయి రైతుల్లో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పంట సాగు విషయంలో ప్రభుత్వం సహకారం ఉంటుందని, పండిన పంటను ఆయిల్ కంపెనీలు తప్పనిసరిగా కొనే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆయిల్ ఫామ్ పంటల వల్ల మార్కెట్లో డిమాండ్ ఉంటుందని, నష్టం వాటిల్లదనే నమ్మకాన్ని రైతులకు కల్పించాలన్నారు. పంట సాగుకు జాతీయ ఉపాధి హామీ పథకం అనుసంధానంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని, రైతులు నిర్భయంగా పంటల సాగు చేసేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, ఏఈఓ ల సహకారంతో పంటల సాగుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, హెల్తీ హార్డ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ భరత్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు మల్లికార్జున్, స్వరూప, వినోద్, శంకర్, రుద్రమూర్తి, లక్ష్మికుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు విధానంపై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి


హాజరైన అధికారులు

# వినాయక నిమజ్జన ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు**

**- శాంతి సంఘం సమావేశంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**తాండూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**
వినాయక నిమజ్జన ఉత్సవ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. బుధవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో డిఎస్పీ శేఖర్‌గౌడ్ నేతృత్వంలో తాండూరు పట్టణంలోని దుర్గా గ్రాయాడర్ హోటల్‌లో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమజ్జ వేడుకల నిర్వాహణనతో పాటు పలు అంశాలపై పట్టణ ప్రముఖులు, ప్రతినిధులు, నేతలు, ఆధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా తీసుకోబోయే చర్యలపై చర్చించారు. ముందుగా ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిద సంఘాల నాయకుల మాట్లాడుతూ.. తాండూరులో ప్రతి పండగను కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటారని తెలిపారు. వినాయక నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందకు తమ వంతు కృషి చేస్తామని పేర్కోన్నారు. ఉత్సవాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, శోభయాత్ర రూట్లలో ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, పట్టణంలో గుంతల మయంగా ఉన్న రోడ్లను పూడ్చివేయాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి గోడవలు, తారతమ్యాలు లేకుండా వేడుకలు జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు చట్టానికి సహకరించాలని కోరారు. చట్టాన్ని ప్రజలు ఎవరు చేతుల్లోకి తీసుకుని అవాంతరాలు సృష్టించరాదని, పోలీసులకు సహకరించాలని సూచించారు. తాండూరులో ప్రతి పండుగలను హిందూ ముస్లింలు ఐక్యతతో కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకొంటారని అన్నారు. వినాయక నిమజ్జన ఉత్సవాలను కూడ ప్రశాంత వాతావరణంలో జరుపుకొని తాండూరుకు గర్వకారణంగా నిలవాలన్నారు. ఎట్టి పరిస్థితిలో డిజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకొనేందుకు అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. నిమజ్జన వేడుకలు ప్రశాతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరు పోలీసు శాఖకు సహకరించాలని అన్నారు. ఐక్యమత్యంతో అందరు కలిసి మెలిసి శోభయాత్రలో పాల్గొనాలని సూచించారు. శోభయాత్రను ప్రశాంతంతగా నిర్వహించేందకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. ప్రతి ఏడాది మాదిరిగా నిమజ్జన వేడుకలు ప్రశాతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహాకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ, రూరల్ సిఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబు, వివిధ శాఖల అధికారులు, వివిద సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గోన్నారు.

# డయాలసిస్ సెంటర్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన

**షాద్‌నగర్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి బుధవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవాలు అందించాలనే లక్ష్యంతో నూతన ప్రభుత్వ ఆసుపత్రి, ఈ డయాసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రోగాల పడిన రోగులు ఆసుప్రతికి వస్తే అన్ని సౌకర్యాలతో అత్యాధునిక సదుపాయలతో వైద్యం అందించడానికి తగిన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, లింగారెడ్డిగూడ ఎంపీటీసీ భిక్ష్వ రామకృష్ణ, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

# అంగన్‌వాడీ కార్మికుల ధర్నా ఉద్రిక్తం

**- కలెక్టర్ కార్యాలయం గేట్లు తోసుకొని పోయిన ఏఐటీయూసీ సీఐటీయూ నాయకులు**

**- డిమాండ్ల పరిష్కారం కోసం పట్టుబట్టిన అంగన్వాడీలు**


కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :**
గత 9 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోవడం వల్ల నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఉద్రిక్తంగా మారింది. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అంగన్వాడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు, అంగన్‌వాడీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్మికులు గత 30, 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న పర్మినెంట్ చేయకపోవడం వల్ల రిటైర్ బెనిఫిట్స్ పొందలేకపోతున్నారని అందుకోసమే రెగ్యూలర్ చేయాలని అంగన్‌వాడీ కార్మికులు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్కీములు ఇతర ఏ అవసరాలు వచ్చినా ప్రతి పనిలో అంగన్‌వాడీ కార్మికులను వాడుకుంటూ ప్రభుత్వం అవార్డులు పొందుతున్న మాకు మాత్రం తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని అంగన్వాడీ కార్మికులు వాపోయారు. అంగన్వాడీ కార్మికులు కోరుతున్న న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఈనాడు సమ్మె మరియు ఈ ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రబుత్వం వీఆర్‌ఏలను ఆర్టీసీని వీలినం చేసి వారికి న్యాయం చేసిన ప్రభుత్వం మహిళలు అయిన అంగన్వాడీ రంగాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని వారు మండిపడ్డారు. అంగన్‌వాడీ కార్మికుల కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని తక్షణమే వీరందరినీ రెగ్యూలరేషన్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు పెండింగ్‌లో ఉన్న అలవెన్సును సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలుచేయాలని వారు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించాలని ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గేట్లను తోసుకుంటూ పోలీసులను ఎదిరిస్తూ ముందుకు సాగారు ఈ క్రమంలో పోలీసులకు నాయకులకు అంగన్వాడీలకు పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. ఈ తోపులాటల్లో అనేక మంది నాయకులు అంగన్‌వాడీ కార్యకర్తలు గాయపడ్డారు. అంగన్‌వాడీ మహిళలపై కొంత మంది మగ పోలీసులు పట్టుకొని లాగడం దుర్మార్గమని వారు మండిపడ్డారు.

# జాతీయ రహదారిపై అండర్‌పాస్ నిర్మించాలి

**-గ్రామస్తులు వినతి**

**-హైవే అధికారులకు ప్రకాష్ గౌడ్ సూచన**


జాతీయ రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అధికారులు

**శంషాబాద్ సెప్టెంబర్20, ప్రభాతవార్త :**
హైదరాబాద్ ,బెంగళూరు జాతీయ రహదారిపై పెద్దషాపూర్ వద్ద గ్రామంలోనికి వెళ్లేందుకు వీలుగా అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామస్తులు సూచిస్తున్న విధంగా నిర్మాణం చేపట్టాలని పెద్దషాపూర్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ,ఎంపిటిసి చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గాదె రాజశేఖర్ తదితరులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నేషనల్ హైవే అథారిటీ అధికారులను కోరారు. అందరికి అనుకూలంగా ఉండేవిధంగా అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని నేషనల్ హైవే అథారిటి అధికారులకు ప్రకాష్ గౌడ్ సూచించారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పెద్ద షాపూర్ వద్ద పనులు నిర్వహిస్తున్నారు. కాగా పెద్దషాపూర్ ప్రాంతం ప్రస్తుతం యాక్సిడెంట్ జోన్‌గా మారిందని తరచుగా జరుగుతున్న ప్రమాదంలో అనేక మంది మృత్యువాత పడుతున్నారని చంద్రశేఖర్, చెక్కల ఎల్లయ్య, సత్యనారాయణ గౌడ్, గాదె రాజశేఖర్ తదితరులు వారి దృష్టికి తీసుకువచ్చారు. తాము సూచించిన విధంగా అండర్‌పాస్ నిర్మిస్తే గ్రామస్తులు అందరికి ప్రమాదాల భయం ఉండదని అక్కడికి భారీ సంఖ్యలో వచ్చిన గ్రామస్తులు తెలిపారు. అందుకు నేషనల్ హైవే అధికారులు అంగీకరించకపోవడంతో కొద్దిసేపు వాగ్వాదాం జరిగింది. ఏజి యూనివర్సిటీ వద్ద నిర్మించిన విధంగా గ్రామంలో నుండి వచ్చే రోడ్డుకు ఎదురుగా అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని వారు పట్టుబట్టారు. ఈ రోడ్డు ఒక పెద్దషాపూర్ గ్రామానికి కాకుండా చుట్టుపక్కల ఉన్న 20 గ్రామాలకు రాకపోకలు సాగించడానికి వీలుగా ఉంటుందని గ్రామస్తులు చేస్తున్న సూచనలు మన్నించి సూచించారు. స్థానికులకు అధికారులకు మధ్యన వాగ్వదాం పెరుగుతుండడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జోక్యం చేసుకొని గ్రామస్తులు సూచించిన విధంగా అలైన్మెంట్ మార్చాలని అధికారులను ఆదేశించారు. దీనితో వారు ఈ ప్రతిపాదననుపై అధికారులకు పంపిస్తామని వారి సూచన మేరకు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన గ్రామస్తులు ఏది ఏమైనాప్పటికి తాము సూచించిన విధంగా అండర్‌పాస్ నిర్మిస్తే ప్రమాదాలు జగరకుండా వాహన చోదకులు సురక్షితంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి, జడ్పిటిసి నీరటి తన్వి రాజు, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, స్థానిక నాయకులు మోహన్ నాయక్, మాచర్ల మోహన్ రావు, పొరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా శ్రీనివాస్, బొద్దం కపిల్‌దేవ్, రాము నాయక్, సత్యానందం ,నాగం గిరి, బొర్ర శేఖర్ ముదిరాజ్, బుద్ధం శ్రీకాంత్, శంకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిగూడకు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరికల దృశ్యం

**యాచారం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని అయ్యవారిగూడ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 20 కుటుంబాలు బుధవారం టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కందికంటి లక్ష్మయ్య, నర్సింహ, కిష్టయ్య, అంజయ్య, పాండు, పంది రాములు, కొప్పు నర్సింహ, యాదయ్య, మూలి జంగయ్య, మూలి కిష్టయ్య, పంది యాదగిరి, జగన్, గణేష్, శివ, చరణ్‌లకు చెందిన కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా మల్‌రెడ్డి రంగారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గంగా లచ్చిరాం నాయక్, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింహ, సామ మల్లయ్య, నక్క పాండరి, పోలమోని జంగయ్య, రామకృష్ణ యాదవ్, సాటు వెంకటయ్య, సామ శ్రీనివాస్, రమేష్, మోతీలాల్, లచ్యా, శంకర్, దేవరం, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీతో పేద వారి సొంత ఇంటి కల సాకారం



పేదలకు గృహలక్ష్మీ పత్రాలను అందజేస్తున్న నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, సెప్టెంబరు20, ప్రభాతవార్త:**

గృహలక్ష్మీ పథకం ద్వారా పేద వారి సొంత ఇంటి కల సాకారం అవుతుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన 78 మందికి మంజూరు అయిన గృహలక్ష్మీ పథకం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని పేదలకు కళ్యాణలక్ష్మీ, గృహలక్ష్మీ, ఆసరా పెంఛన్లు తదితర పథకాలను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్, అన్నంరాజు లావణ్య, కో ఆప్షన్ సభ్యులు షఫీ, నాగారం పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, నాయకులు అన్నంరాజు శ్రీనివాస్, నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పి సునితారెడ్డి, చక్రవర్తి**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్20, ప్రభాతవార్త:**

యువత మాదకద్రవ్యాల బారిన పడకుండ ఉన్నత విద్యను అభ్యసించాలని రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పిలు డి.సునితా రెడ్డి, జి.చక్రవరిలు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై షార్ట్‌ఫిలిం, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడిఉన్నందున పొరుగు దేశాలు యువతను లక్ష్యంగా చేసుకొని మాదకద్రవ్యాలకు, మత్తుపదార్థాలకు బానిసలుగా చేస్తూ మన దేశ భవిష్యత్తును నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో కళాశాల విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభాలపై అవగాహన కల్పించి 'మిషన్ పరివర్తన్' తీసుకరావడమే లక్ష్యంగా పనిచేస్తుందని వారు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని ఆదుకునేందుకు టోల్‌ఫ్రీ నెంబర్ 14446 నిరంతరం పనిచేస్తుందని అదేవిదంగా విద్యార్థులు 8712671111కి ఫోన్ ద్వార మాదకద్రవ్యాలపై సమాచారం అందించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మెన్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్.ఎస్ సైని, డిఎస్పి సుబ్బరామిరెడ్డి, రమేష్, కళాశాల డాక్టర్ కొడుగంటి వెంకట్ రావు, శ్రీనాథ్ రెడ్డి, పి.పార్థసారధి, రిషిసయాల్, సిఐ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు సకాలంలో వైద్యం అందించాలి




ఎదులాబాద్‌లో పశుపోషకులకు మందులు అందజేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ సురేశ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

పశుపోషణలో వైద్యుల సూచనలు పాటించాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని పశు ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పశుసంవర్ధకశాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరంలో 153 పశువులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కాలేరు సురేశ్‌ల చేతుల మీదుగా 20 మంది పశుపోషకులకు అందజేశారు. ఈసందర్భంగా 8 పశువులకు చుడి, చుడి లేని పశువులు 45, నట్టల నివారణ 80, సాధారణ పరీక్షలు 20 పశువులకు చేశారు. ఈసందర్భంగా పశువైద్యాధికారిణి పద్మిని పశువుల ఆరోగ్యంకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కందుల కుమార్, వెటర్నిటీ సిబ్బంది జవాజి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరస్వామికి భక్తి, శ్రద్ధలతో నిత్యపూజలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో గణనాధునికి నిత్యపూజలు భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపాలలో భక్తులు ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. బుధవారం బాలాజీనగర్‌కాలనీలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి యంగ్‌మ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేశునికి ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు ఆయనను శాలువాతో సన్మానించి ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్, ప్రణయ్, యంగ్‌మ్యాన్ యూత్ సభ్యులు సంపత్, బాలు, ప్రవీణ్, చందు తదితరులు పాల్గొన్నారు.



గణనాధుని పూజలో పాల్గొన్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

# కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి



దమ్మాయిగూడ మున్సిపాలిటీ గృహలక్ష్మీ గృహలక్ష్మీ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి



గృహలక్ష్మీ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర, సెపెంబరు20, ప్రభాతవార్త:**

కేసీఆర్ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని గృహలక్ష్మీ పథకం ద్వారా మొదటి విడుత ద్వారా లబ్దిదారులకు 74 మందికి మంజూరు పత్రాలను అందేజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇళ్లు లేని ఖాళీ స్థలం ఉన్న అర్హులైన లబ్దిదారులకు గృహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ సహకరిస్తుందని ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజలకు ఎంతో మేలు చేయాలనే ఆలోచనతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి వారికి అందజేస్తుందని ఈ విషయంలో గత యాబై ఆరు సంవత్సరాలుగా జరుగని అభివద్ది సీఎం కేసీఆర్ హయాంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగళపురం వెంకటేష్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, వసుపతి రమేష్‌గౌడ్, రామారం శ్రీహరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు షేక్ షాదుల్, బీఆర్ఎస్ నాయకులు వసుపతి శ్రీకాంత్ గౌడ్, సంపనబోలు హరిగౌడ్, ఒర్సు రాములు తదితరులు పాల్గొన్నారు.

## గోదుమకుంట గ్రామ లబ్ధిదారులకు....

గృహలక్ష్మీ పథకం ఇళ్లు లేని నిరుపేదలకు వరంలాంటిదని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం గోదుమకుంట గ్రామానికి చెందిన 26 మంది లబ్దిదారులకు గృహలక్ష్మీ అర్హత పత్రములను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం కింద ఖాళీ స్థలం, ప్లాట్ ఉన్న వారికి రూపాయలు 3 లక్షల చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు. గృహలక్ష్మీ పథకం కింద ఉత్తర్వులు రాని వారు ఎలాంటి నిరాశకు గురి కావద్దని ఎవరూ బాధపడకూడదని సొంత ప్లాట్, ఖాళీ ప్రదేశం ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి 3 లక్షల రూపాయల చొప్పున ఇప్పించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, చీర శేఖర్, చీర రజిత శ్రీ మహేష్, సామల ప్రేమ్‌రాధ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరథ గౌడ్, నాచారం పద్మ, మంచాల స్వరూప పెంటయ్య, శివలింగం పాల్గొన్నారు.

## కేశవరంలో గృహలక్ష్మి పథకంలో అవకతవకలు

**-సమగ్ర విచారణ జరపాలి**

**-గ్రామపంచాయతీ ముందు బైఠాయించిన ఎంపిటిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల సిపిఐ కార్యదర్శి, దరఖాస్తుదారులు**



కేశవరంలో గృహలక్ష్మి పథకం మంజూరులో అవతవకలు గ్రామపంచాయతీ ముందు బైఠాయించి ధర్నా చేసి నిరసనలు తెలిపిన ఎంపిటిసి సభ్యులు జి.హన్మంతరెడ్డి, మాజీ సర్పంచు బి.నర్సింలుయాదవ్, పలువురు నాయకులు, ధరఖాస్తుదారులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

కేశవరంలో గృహలక్ష్మి పథకంలో అవతవకలు జరిగినట్లు, అనర్హులను ఎంపిక చేశారని, అర్హులైన లబ్దిదారులకు అన్యాయం చేశారని వెంటనే విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ఎంపిటిసి సభ్యులు జి.హన్మంతరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచు బి.నర్సింలుయాదవ్, పలువురు నాయకులు, ధరఖాస్తుదారులు గ్రామ పంచాయతీ వద్ద బైఠాయించి దర్నా చేసి నిరసనలు తెలియజేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గృహలక్ష్మి పథకం మంజూరులో అవతవకలు జరిగినట్లు దీన్ని నిరసిస్తూ కేశవరం గ్రామపంచాయతీ ముందు వారు నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగ కేశవరం గ్రామ ఎంపిటిసి సభ్యులు జి.హన్మంతరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సుమారు 156మంది వరకు గృహలక్ష్మి పథకం కోసం ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అందులో కేవలం 36 మందికి మాత్రమే ఎంపిక చేశారని, ఎంపికైన లబ్దిదారులలో మూడంతస్థుల ఇళ్లు ఉన్న వారు, రెండు అంతస్థులు ఉన్న వారికి గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు అయినట్లు ఆయన విమర్శించారు. అర్హులైన లబ్దిదారులకు మంజూరు చేయలేదన్నారు. సంబంధిత అధికారులు వెంటనే గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద వారి ఇళ్లను, ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం 3లక్షల రూపాయలు పొందటానికి తగు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి జి.హన్మంతరెడ్డి, మాజీ సర్పంచు బి.నర్సింలుయాదవ్, మరి కొందరు నాయకులు డిమాండ్ చేశారు. దీనిలో వారితో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ అమోయ్‌కుమార్

**-నేడు రాష్ట్ర మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా పంపిణీ**



మేడ్చల్ జిల్లా పరిధిలోని దుండిగల్‌లో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని దుండిగల్‌లో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను గురువారం రాష్ట్ర మంత్రి కెటిఆర్ విచ్చేసి ప్రారంబించి లబ్దిదారులకు పంపిణీ చేయనున్నందున మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సందర్శించి ఏర్పాట్ల పరిశీలించారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని దుండిగల్‌లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను గురువారం మంత్రి కెటిఆర్ విచ్చేసి వాటిని ప్రారంబించి పంపిణీ చేయనున్నందున మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సందర్శించారు. పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీఓ శ్యామ్‌ప్రకాశ్‌తో కలిసి దుండిగల్‌లోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్‌లో మున్సిపల్, ఐటి శాఖల మంత్రి కెటి రామారావు రెండవ విడత డబుల్‌బెడ్‌రూమ్‌లను పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్దం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీఓ శ్యామ్‌ప్రకాశ్, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల అనుమతులపై వస్తున్న అనుమానాలను గుర్తించాలి

**- ఎబివిపి నాయకులు సురేందర్**



ప్రైవేటు పాఠశాలల అనుమతులపై విచారణ జరపాలని ఎంపిఇఒ మనోహర్‌కు వినతి ఇస్తున్న బిజెవైఎం

**కందుకూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలు ఎన్ని ఎన్ని పాఠశాలలకు అనుమతులు ఉన్నాయి అనుమతులు లేని పాఠశాలల విషయం ఏమిటి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఒక పాఠశాల పేర్లుమార్చి, మార్చి, పాఠశాలను కొనసాగిస్తు విద్యార్థులను వారి పేరెంట్స్‌ను అయోమయానికి గురి చేస్తుందని ఈ విషయంలో విచారణ జరిపి ఖఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటను పునరావృతం కాకుండా చూడాలని బిజెవైఎం జిల్లా నాయకులు సామ సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయమైగురువారం ఎంపిఇఒ మనోహర్‌ను కలిసి నినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు మండల కేంద్రంలో కొనసాగుతున్న ఒక ప్రైవేటు పాఠశాల కొన్ని రోజులు గౌతమి పాఠశాలగా కొనసాగిందని అతరువాత శ్రీచైతన్య పాఠశాలగా కొనసాగుతుందని ఇక్కడ వందల సంఖ్యలో విద్యార్తులు జాయిన్ అయ్యారని ఈ పాఠశాలఏపేరున నడుస్తుందని ఏవిదమైన అనుమతులు తీసుకున్నారని అయన ప్రశ్నించారు. పాఠశాలల బ్రాండ్ పేరు చెప్పుకుని విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులనుండి అడ్డగోలుగా ఫీజులు గుంజుతున్నారని అయితే విద్యార్థులకు భవిష్యత్తులో వచ్చే అర్హత సర్టిఫికెట్‌లు ఏపేరుపైన వస్తాయని పాఠశాలలకు అనుమతులు లేక పోతేభవిష్యత్తులో విద్యార్థుల జీవితం అందకారం అవుతాయని ఈ విషయమై అకడమిక్ సంవత్సరం ప్రారంబంలోనేపరిశీలన చేయాలని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అయన కోరారు. ఈ విషయమై ఎంపిఇఒ సానుకూలంగా స్పందించినట్లు పూర్తి విచారన చేసి విద్యార్థులకు అన్యాయం జరుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయనతెలిపినట్లు సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిల్లి శ్రీనివాస్, అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ మహోత్సవ్ ఎఫ్‌డి పథకాలు పొడిగింపు

శామిర్‌పేట సెప్టెంబర్20, ప్రభాతవార్త : ఐడిబిఐ బ్యాంక్ తన ప్రసిద్ద అమృత్ మహోత్సవ్ ఎఫ్‌డి పథకాలపై పండుగ ఆఫర్లను విస్తరించింది. ఈ పరిమిత కాల ప్రమోషన్‌లో 444 రోజుల ఎంపికతో లాభాదాయకమైన గరిష్ట రేటు ఏడాదికి 7.75శాతం ఇది కాకుండా 375 రోజుల ఎంపికతో ఏడాదికి 7.60శాతం వడ్డీ రేటు అందిస్తుంది. ఈ పండుగ ఆఫర్ విస్తరణ అక్టోబర్ 31 వరకు పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది.

## ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు

**-జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు అన్ని రకాలుగ చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన వీడియో కాన్పరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్పరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్పరెన్స్ ద్వారా ఆమె సమీక్షించారు. పంట రుణ మాఫీ, ఎరువుల పర్యవేక్షణ, ప్రభుత్వ ఉత్తర్వులు 58,59రెగ్యులరైజేషన్, గృహలక్ష్మి, ఆసరాఫిన్షన్లు, ఇళ్లపట్టాల పంపిణీ, హరితహారంతో పాటు పలు అంశాలపై ఆమె సమీక్షించారు. కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కృషి జరుగుతుందన్నారు. గృహలక్ష్మి పథకం కింద జిల్లా వ్యాప్తంగ వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల ఎంపికను వేగవంతం చేసినట్లు ఆమెకు వివరించారు. జిల్లా వ్యాప్తంగ ఇప్పటి వరకు 17వేల పైన గృహలక్ష్మి ధరఖాస్తులు అందినట్లు కలెక్టర్ వివరించారు. మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ఉత్తర్వు పత్రాలను అందజేశామన్నారు. రుణమాఫీకి సంబంధించి రైతుల ఖాతాలో రూపాయలు జమ చేసేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. 4చ736మంది రైతుల ఖాతాలకు రూ.21.30కోట్ల జమ చేసినట్లు కలెక్టర్ వివరించారు. పలు అంశాలపై ఆయన జిల్లాకు సంబంధించి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ ఆగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో వార్డు అధికారుల నియామకం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘంలో ఆరుగురు వార్డు అధికారులను నియమించారు. రెవెన్యూశాఖలో విఆర్‌ఏలు పనిచేసిన 9 మంది జూనియర్ అసిస్టెంట్లను ప్రభుత్వం ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి కేటాయించింది. ఈమేరకు మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీ ఆరుగురికి 18 వార్డుల బాధ్యతలను అప్పగించగా మరో ముగ్గురికి కార్యాలయంలో ఇతర విధులను నిర్దేశించారు. వార్డు అధికారుల కింద ఆరుగురు బిల్‌కలెక్టర్లు పనిచేసేలా జాబ్‌చార్ట్ ఏర్పాటు చేసి నియమించారు. భౌగోళికంగా ఒకే దగ్గర ఉన్న వార్డులను కలిపి ఒక వార్డు అధికారిని నియమించి వారికి పారిశుద్యం, నీటిసరఫరా, వీధిదీపాలు, పన్నుల వసూలు, హరితహారం, పట్టణ ప్రగతి, ఎన్నికల పనులు, ప్రభుత్వం నిర్దేశిత పనులు, సాంఘిక సంక్షేమ పథకాలు, ప్రజాసమస్యల పరిష్కారం, ఎల్‌ఆర్‌ఎస్ తదితర విధులను అప్పగించారు. వార్డుఅధికారి ఎం.యాదేశ్‌కు 1,8, 16 వార్డులు, ఎ.సందీప్‌కు వార్డులు 2,3, జి.రాజారమేశ్‌కు 5, 6, 11 వార్డులు, ఎం.శ్రీకాంత్‌కు 10, 15, 9 వార్డులు, ఎస్.ప్రభాకర్‌కు 4, 12, 13, ఎ.బాబుకు 7, 17, 18 వార్డులను కేటాయించారు. ఆఫీసులో బి.దుర్గ మల్లేశ్వరికి సీ1 సెక్షన్/కౌన్సిల్ సమావేశం కార్యక్రమం, మెటిరియల్ స్టాకు మెయింటనెన్స్, కె.రాణికి ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్, పెన్షన్లు, ఎ.మధుకు ప్రభుత్వంకు సంబంధించిన పనులు చేసేందుకు కంప్యూటర్ ఆపరేటర్ గా నియమించారు. మూడు వార్డులకు కలిపి ఒక వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వార్డు ఆఫీసులో వార్డు అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సేవలను అక్కడే పొందేవిధంగా కమీషనర్ చర్యలు చేపడుతున్నారు.

## విజేత కళాకారులకు కిరిటాలు ప్రదానం

శంషాబాద్ సెప్టెంబర్20, ప్రభాతవార్త : భారతీయ శాస్త్రీయ ప్రదర్శన కళల రంగంలో తదుపరి తరం ప్రతిభను గుర్తించడం వృద్ధి చేయడం మరియు మద్దతు ఇచ్చేందుకు అంకితమైన వేదిక హెచ్‌సిఎల్ కాన్సర్ట్స్ చెన్నైకి చెందిన రాప్పాడి మ్యూజిక్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ది కర్నాటిక్ క్వెస్ట్ మూడవ ఎడిషన్ విజేతలను నేడు ప్రకటించింది. దీనిలో 18 నుండి 30 ఏళ్ల వయస్సులో ఉన్న అసాహ్యంగా ప్రతిభావం తులైన కర్నాటక సంగీతకారులను గుర్తించి, వారికి సాధికారత కల్పించేందుకు ప్రత్యేకంగా ఒక రకమైన భారతీయ సంగీత పోటీలను రూపొందించింది. ఐదు విభాగాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మూడు నెలల పాటు నిర్వహించిన నాలుగు రౌండ్ల మూల్యాంకనం అనంతరం ది కర్నాటిక్ క్వెస్ట్ విజేతల కిరిటాలను ప్రదానం చేశారు. విజేతలు ప్రఖ్యాత హెచ్‌సిఎల్ కాన్సర్ట్స్ ప్లాట్ ఫారంపై తమ కళను ప్రదర్శించి, ప్రతిభను చాటి చెప్పేందుకు అవకాశం దక్కించుకుంటారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి




విద్యార్థులకు ఆర్టీసి బస్ పాసులను అందజేస్తున్న కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్

**కీసర, సెప్టెంబరు20, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని దమ్మాయిగూడ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే 150 మంది విద్యార్థులకు, 60 మంది దివ్యాంగులకు తన సొంత నిధులతో ఆర్టీసి బస్ పాసులను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంగిచర్ల డిపో మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు, ఘట్‌కేసర్ స్టేషన్ మాస్టర్ వెంకటేష్, బస్ పాస్ ఇంచార్జి రామరాజు, ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు పరిమళ, పాండు రంగారెడ్డి, బిఆర్‌టియు మేడ్చల్ జల్లా ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శ్రీనివాస్, 2 వార్డు అధ్యక్షులు కన్నయ్య, మున్సిపాలిటీ యువజన ఉపాధ్యక్షులు ఏలూరు సందీప్, మైనారిటీ జెయింట్ సెక్రటరీ మజీద్, 2 వార్డు మైనారిటీ అధ్యక్షులు మోహిన్, నాయకులు యూసుఫ్, లక్ష్మణ్ చారీ, మహిళా నాయకులు కవిత, నాగమణి, అనూష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి ఇందిర కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ఎంపిపి ఇందిర లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

**కీసర, సెప్టెంబరు20, ప్రభాతవార్త:**

కీసర మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ అత్తమ్మ నర్సమ్మ మంగళ వారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ బుదవారం వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు మల్లారపు శ్రీహరి గౌడ్, మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్‌లను పరామర్శించారు.

## దక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ర్యాలీ




మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న తపాలాశాఖ సిబ్బంది

**మేడ్చల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

మేడ్చల్ పట్టణంలో తపాలశాఖ ఆధ్వర్యంలో దక్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (డిసిడిపి) ర్యాలీ నిర్వయించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం మీదుగా పట్టణ వీదుల గుండా ర్యాలీ చేపట్టి పోస్టాఫీస్ వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ మహోత్సవాలు



మేడ్చల్ అంగన్‌వాడి కేంద్రంలో నిర్వయించిన పోషణ మహోత్సవాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు సాయికుమార్, మహేష్

**మేడ్చల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

మేడ్చల్ పట్టణంలోని 7వ వార్డులో గల అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాల భాగంగా చిరుదాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వయించారు. ఈ సందర్భంగా చిరుదాన్యాల ప్రాముఖ్యత, వాటి ఉపయోగాన్ని వివరించి అవగాహన కల్పించారు. అదే విదంగా అంగన్‌వాడి కేంద్రంలో లబ్ధిదారులు పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు సాయి కుమార్, కొడే మహేష్, ఐసిడిఎస్ సిడిపిఓ ఉదయశ్రీ, ఏసిడిపిఓ స్వర్ణలత, సూపర్‌వైజ్ హైమావతి, అంగన్‌వాడి టీచర్లు శోభ, ఇందిరా, విజయలక్ష్మీ, ఉమారాణి, ధనలక్ష్మీ, ఆశావర్కర్లు, అంగన్‌వాడి ఆయాలు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్‌బెడ్రూం ఇళ్లు కేటాయించాలి

**-సీపీఎం, సీపీఐ నాయకుల ధర్నా**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

అర్హులైన నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని వాపపక్షనాయకులు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయ ం ముందు బుధవారం సీపీఎం, సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కె.జయచంద్ర, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబితలు మాట్లాడుతూ ఘట్‌కేసర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలు ఉన్నారని, అర్హులైన వారికి ప్రతాపసింగారం, వెంకటాపూర్ గ్రామాల్లో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానికులకు 50 శాతం ఇండ్లు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, స్థానికులకు ఇండ్లు ఇవ్వకుంటే పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఇండ్ల కేటాయింపులో లాటరీ పద్దతిని పాటిస్తున్న అధికారులు రాజకీయ ప్రమేయం లేకుండా పారదర్శకంగా ఇండ్లు అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కృష్ణకు నాయకులు ఇండ్ల కేటాయింపుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, సీపీఎం నాయకులు కడమంచి యాదగిరి, కె.సోమయ్య, కె.అలివేలు, బిఆర్.సునీత, అనిత, సరోజన, దుర్గాప్రసాద్, మంజుల, సుజాత, ఎండి.సర్వాణ తదితరులు పాల్గొన్నారు.




ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం, సీపీఐ నాయకులు

## కవ్వగూడ పాఠశాల విద్యార్థులకు బస్సు పాసులు అందజేత



**శంషాబాద్ సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
కవ్వగూడ గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు స్థానిక సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ తన సొంత డబ్బులతో బస్సుపాసులను అందజేశారు.బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దాదాపు 100మంది విద్యార్థులకు ఆయన బస్సు పాసులను అందజేశారు.విద్యార్థులు పాఠశాలలకు గాని మరి ఇక్కడికి గాని వెళ్లేందుకు వీలుగా వీటిని తన సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.ఈ పాసులు విద్యార్థులకు చేదోడువాదోడుగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పాఠశాలలో విద్యార్థులలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరం చేస్తానని రమేష్ యాదవ్ హామీ ఇచ్చారు.కవ్వగూడ గ్రామపంచాయతీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి,శంకర్ నాయక్,ఆట్బర్ట్,సబిత ,ఖలీల్,విజయలక్ష్మి, అంజలి, తదితరులు పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సర్పంచ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద అన్నదానం



అన్నదానం చేస్తున్న సుష్మామహేందర్ రెడ్డి

**శంషాబాద్ సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన లంబోదారుని విగ్రహం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి ,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సుష్మామహేందర్ రెడ్డి మాట్లాడుతూ....మున్సిపల్ కార్యాలయంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.నవరాత్రి ఉత్సవాలను అందరూ శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆమె సూచించారు.అందరి మధ్యన ఐక్యమత్యానికి ఈ ఉత్సవాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రేఖ గణేష్ గుప్తా,కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి సెప్టెంబర్20,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండా గ్రామపంచాయతీకి చెందిన కాట్రావత్ ముత్యాల్లి అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగఢా సానూభూతి తెలుపుతూ 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు జర్య నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపి,శ్రీను,కొర్ర తావుర్య,కొర్ర రాజేశ్,కిషన్,మంగ్య,వార్డుమెంబర్ శ్రీను,పాల్గొన్నారు

## పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలి



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 20,(ప్రభాతవార్త):**
కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శంకర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి ఎక్కడ కనడబడడం లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమె ఇప్పటికి ధర్శనమిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో మల్లి ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఆయన పెర్కోన్నారు. గ్రామాల్లోని కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలిని ఆయన కోరారు. పార్టీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు వుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటీసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, యుత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, బలవంత్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, దస్తగిరి, అనిల్, యాదయ్య, షకిల్, అశోక్, నరేష్, రమేష్, శ్రీశైలం, అంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్20, ప్రభాతవార్త:**
రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండమోని జయమ్మ ధీమా వ్యక్తం చేశారు.టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశాలమేరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహిళా కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తుక్కుగూడ విజయభేరి సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలతో తెలంగాణ మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.కాంగ్రెస్ అధికాంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారటీలను అమలు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్,తుక్కుయాంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరాంరెడ్డి,వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్‌రాజ్ గౌడ్,అబ్దుల్లాపూర్మెట్ ఎంపిపి బుర్రరేఖ మహేందర్ గౌడ్,తుర్కయాంజాల్ మున్సిపల్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్,బ్లాక్ అధ్యక్షురాలు సుబ్బారు మల్లికాపాండు, కౌన్సిలర్ ఆకుల మమతాఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళా కాంగ్రెస్ నేతలు

# పేదలకు గ్యారంటి ఇచ్చిన సోనియమ్మ

-కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అందరికి వెలుగులు
-జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ

**నందిగామ సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ హైదరాబాద్ తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సమావేశంలో పేద,బడుగు,బలహీన,వర్గాల ప్రజలకు మీకు అండగా మేముంటామని,అన్ని రకాల గ్యారంటీ ఇచ్చారని రంగారెడ్డి జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ అన్నారు.బుధవారం ఆయన నందిగామ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు... కాంగ్రెస్ గ్యారంటి కార్డుతో రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోపు మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు రూ.2500 నగదును అందించడంతో పాటు గ్యాస్ సీలిండర్ రూ.500లకు అందించి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు.రైతులకు బరోసా కల్పించే దిశగా ప్రతియోటా రైతులు ,కౌలు రైతులకు పదిహేను వేల రూపాయలు,వ్యవసాయ కూలీలకు పన్నెండు వేల రూపాయలు వరి పంటకు 500 బోనసును అందిస్తున్నామన్నారు.ప్రతి ఇంటికి గృహాజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం అందించి గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందిస్తున్నామన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు 2500 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తామన్నారు.యువత కోసం యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షల విద్య బరోసా కార్డును అందించడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.చేయూత



నందిగామలో మాట్లాడుతున్న జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ

పథకం ద్వారా వృద్ధులకు ,వితంతువులకు ,వికలాంగులకు ,గీత కార్మికులకు చేనేత కార్మికులకు ,ఒంటరి మహిళలకు ప్రతి నెల 4వేల రూపాయలు ఫించన్ అందజేస్తామన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం ద్వారా పది లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయాలను పొందవచ్చన్నారు.క్షేత్రస్థాయిలో ఈ కాంగ్రెస్ గ్యారంటీ కార్డును ప్రతి ఇంటికి అందిస్తామని తెలిపారు.రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మె సత్తయ్య,నియోజకవర్గం కాంగ్రెస్ ఎస్టీ సేల్ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్,తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి : ఎమ్మార్పిఎస్



నందిగామలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎంఎస్‌పి,ఎమార్పిఎస్ నాయకులు

**నందిగామ సెప్టెంబర్ 20,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా దళితులు,గిరిజనులపైన దాడులు,అవమానాలు ,ఆరాచకాలు,అత్యాచారాలు పెరిగిపోయాయని నందిగామ మండల ఎమ్మార్పిఎస్ ఇంచార్జీ కొంగర లక్ష్మయ్య అన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నందిగామ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా జరిగే దీక్షలో భాగంగా నందిగామలో జరిగిన రిలే నిరాహార దీక్షలో మామిళ్లపల్లి శ్రీను మాదిగ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంజయ్య ,కొంగర శేఖర్,కొంగర యాదగిరి,మామిళ్ల పల్లి బీమయ్య,సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి మండలంలో ధర్నా చేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**తలకొండపల్లి సెప్టెంబర్20,ప్రభాతవార్త :** పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పిఎస్ నాయకులు పలువురు డిమాండ్ చేశారు.బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో కిరణ్ పూలే మాదిగ ఆధ్వర్యంలో రాస్తారోకా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... .కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మాదిగల అభివృద్ధి కోరే బిజెపి వెంటనే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోద తెలిపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమార్పిఎస్ జిల్లా కార్యదర్శి కిరణ్,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల రాములు,పోతుగంటి చెన్నయ్య,వార్డు సభ్యులు వెంకటయ్య,నాయకులు ప్రహ్లాద్ ,శివరాజ్,సురేష్,కిరణ్ ,అజయ్,వంశీ,శశి ,జగన్ ,కుమార్,అదేశ్,సందీఫ్ ,బన్నీ ,వినయ్,తిరుపతి,వందానయ్య,పాల్గొన్నారు.

# రుణాలను బాధ్యతగా చెల్లించాలి : జడ్పిటిసి జంగారెడ్డి

**కందుకూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**
డ్వాక్రా పొదుపు సంఘాలు రుణాలు తీసుకొవడం ఎంత ముఖ్యమో తిరిగి చెల్లించడం అంతే ముఖ్యమని గుర్తించాలని జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి సూచించారు. గురువారం మండల మహిళా సమాఖ్య 14 వ సర్వసభ్యసమావేశం జరిగింది. మండల సమైఖ్య ఎపిఎం కవిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా 2022-23 సం, సమైఖ్య ప్రగతి నివేదికను సమావేశంలో సమర్పించారు. మండలంలో 1338 మహిళా పొదుపు సంఘాలు ఉన్నాయని 54 గ్రామసంఘాలు ఉన్నాయని ఈ సంవత్సరం సంఘాలకు 60 కోట్ల రుణాలను బ్యాంకు లింకేజీద్వారా 80 లక్షల రూపాయలు మండల సమైఖ్య ద్వారా రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక జెడ్పిటిసి జంగారెడ్డి ఎపిడి జంగారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు డ్వాక్రా పొదుపు సంఘాలు సాదించిన పొదుపు ప్రగతి వలన నేడు అయా సంఘాలు ఆర్థిఖ స్వావలంబన వైపు పరుగులు పెడుతున్నాయని ఇది స్పూర్తిదాయకమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని మరింత ప్రగతి సాదించాలని దానిద్వారా అయా కుటుంబాలు అర్థికంగా ఎదగాలని అశాబావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఎపిడి జంగారెడ్డి మాట్లాడుతు కందుకూరు మండల సమైఖ్య ప్రగతిలో జిల్లాకు రోల్ మాడల్‌గా నిలవాలన్నారు. లక్ష్య సాదనలో జిల్లాలో ఇప్పటికే కందుకూరు మండల సమైఖ్య మొదటి స్తానంలో



మండల సమైఖ్య సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాప్రనిధులు

నిలిచిందని ఇదే స్పూర్తిని కొనసాగిస్తు మరింత ప్రగతి సాదించాలన్నారు. దానికి సంగాలు కృషిచేయాలని రుణాలు తీసుకోవడం తిరిగి సకాలంలో చెలించడం చేయాలన్నారు. పొదుపు సంఘాల సంఖ్యను పెంచాలని అర్హులైన ప్రతి మహిళ డ్వాక్రాపొదుపు సంఘం సబ్యులుగా ఉండాలని ప్రభుత్వం అందిస్తున్న సహకారం అందరికి అందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం స్వర్ణళత, ఎంపిడిఓ వెంకట్రాములు, ఎపిఓ రవిందరెడ్డి, కార్యదర్షి రేవతి. తోపాటు సమైఖ్య కార్యవర్గం సభ్యులు డ్వాక్రా సంఘాలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు అందని పౌష్టికాహారం



అయ్యప్పరెడ్డిగూడ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలతో మాట్లాడుతున్న వార్డు అధికారులు

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్పరెడ్డిగూడ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు అందాల్సిన పౌష్టిక ఆహార పదార్థాలు అందడం లేదని కాలనీవాసులు వాపోయారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ వార్డు అధికారులు సత్తయ్య, వినోద్, శంకరయ్య, చంద్రశేఖర్‌లు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించడంతో ఈ తతంగం అంతా బయటకు వచ్చింది. కాలనీలోకి బాలింతలను అంగన్‌వాడీ కేంద్రానికి పిలువగా గత మూడు సంవత్సరాలుగా కాలనీలోని గర్భిణీలకు, బాలింతలకు అందాల్సిన కోడి గుడ్లు, కందిపప్పు, నూనె, బాలామృతం, పాలు తదితర పౌష్టికాహారాలు అందించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ప్రభుత్వం తరఫున వస్తున్న పౌష్టిహాకాహార పదార్థాలు పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. కాగా అంగన్‌వాడీ కేంద్రంలో 25 ట్రేల గుడ్లు, నూనె, మురుకులు తదితర పౌష్టిక ఆహార పదార్థాలు నిలువ ఉండడంతో అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే బాలింతలకు, పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదికను అందించడం జరిగిందని అధికారులు నివేదికలో పేర్కొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలి

- వైస్ ఎంపిపి కొడవటికంటి శ్రీనివాస్‌రెడ్డి



గ్యారెంటీ స్కీమ్ కార్డులను విడుదల చేస్తున్న నాయకులు

**యాచారం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మంథన్ గౌరెల్లి, కేసీతండా గ్రామాల్లో బుధవారం మండల కాంగ్రెస్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుక్కుగూడ బహిరంగ సభలో ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రకటించిన సంక్షేమ పథకాల గ్యారెంటీ కార్డులను విడుదల చేశారు. ఈ పథకాలను కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొడవటికంటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపి గజ్జి రామకృష్ణ యాదవ్, ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్‌నాయకక్, సీనియర్ నాయకురాలు అమృతసాగర్, పిఎసిఎస్ బ్యాంకు మాజీ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మండల ప్రెసిడెంట్ నర్సింహ, కోఆప్షన్ సభ్యులు ఉస్మాన్ పఠాన్, రాజిరెడ్డి, పాండురంగారెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, లక్ష్మారెడ్డి, అక్బర్, పాండు, మంజుల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు

-నిత్యపూజలందుకుంటున్న వైనం



నందిగామలో అంబేద్కర్ కాలనీలో వినాయకుడికి పూజలు చేసిన కాలనీవాసులు

**నందిగామ సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా నందిగామ మండలంలోని ఆయా గ్రామాలలో కొలువైన గణనాథులు నిత్యపూజలందుకుంటున్నారు.మండల కేంద్రమైన నందిగామ అంబేద్కర్ కాలనీలో నెలకొల్పిన వినాయకునికి కాలనీ వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు.చిన్న,పెద్ద,ముసలి ,ముతక వయో బేదం లేకుండా పూజల్లో పాల్గొనడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ వేడుకల్లో పబ్బతి నర్సింగ్ రావు,కరుణాకర్,తప్పుడు నర్సింహ్మా,పూర్ణం శ్రీకాంత్,శ్రీనివాస్,బీస బాలయ్య,బీస నర్సింగ్ రావు,బీస శ్రీను,కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎండీ సునీతప్రసాద్

**షాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**
వినాయక చవితి నవరాత్రులలో భాగంగా షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ గ్రామ శివారులో గల గణనాథునికి వాసుదేవ రియల్టర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సునీతప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు.ఈకార్యక్రమంలో మద్దూర్, హైతాబాద్, సోలిపేట్ గ్రామస్థులు శివాజీ, మహేందర్,విజయ్, గణేష్,పర్వతం, బలవంతం తదితరులు ఉన్నారు.

## సలీం మృతి పార్టీకి తీరని లోటు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 20,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి కొందుర్గు మండల మాజి కో ఆప్షన్ మెంబర్ సలీంపటేల్ మరణం తమ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాద్ బంజారహిల్స్‌లోని ఓ ప్రైవేటు అసుపత్రిలో చికిత్స పొందుతూ బుదవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న శంకర్ సలీంపటేల్ ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగె షాద్‌నగర్ మాజి ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సలీంపటేల్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎజాజ్ ఆలీ, తదితరులు ఉన్నారు.

## లలిత ఆసుపత్రిపై ఆరోపణలు నిరాధారం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు అరవింద్‌కుమార్, భరత్‌కుమార్

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లిలోని లలిత ఆసుపత్రిపై వస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమని ఆ ఆసుపత్రి వైద్యులు అరవింద్‌కుమార్, భరత్‌కుమార్ అన్నారు. ఆసుపత్రిలో బుధవారం వారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో పేద ప్రజలకు న్యాయంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. సగం వైద్యం చేసి మొత్తం డబ్బు వసూలు చేశారని ఒక దినపత్రికలో వచ్చిన వార్తను వారు తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణ పూర్తిగా అవాస్తవమని వారు తోసిపుచ్చారు. నగరానికి చెందిన కంగుల అప్పయకు రోడ్డు ప్రమాదంలో కాలు మడమకు తీవ్ర గాయం అయ్యిందని అన్నారు. కుడి చేతి చిటికన వేలికి సర్జరీ అవసరం లేకపోవడంతో అల్నా స్పింట్‌ను తొడిగిస్తే సరిపోతుందని తెలిపామని అన్నారు. చిటికన వేలు సర్జరీ లేదన్న విషయం కుటుంబీకులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. కాగా డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి మూడు రోజులుగా సెలవుపై ఇతర ప్రాంతానికి వెళ్లినా అనవసరంగా అతని పేరు పత్రికల్లో రావడం బాధాకరమని అన్నారు. తమ ఆసుపత్రిలో పూర్తి సిసి ఫుటేజీలు ఉన్నాయని, తాము ఏదైనా తప్పు చేసి ఉంటే తమను ప్రశ్నించాలనని అన్నారు. ఈ విషయంపై శంకర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## బాధితులకు పరిహారం చెక్కులను అందజేత



బాధితులకు పరిహారం చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని మంంథన్‌గౌరెల్లి, కేసీ తండా గ్రామాల్లో ఇటీవల కురిసిన వడగండ్ల, ఈదురుగాలులకు నష్టపోయిన 621 మంది రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 53.11 లక్షల చెక్కులను బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సర్పంచ్‌లు విజయలక్ష్మి, కిషన్, ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్, ఆర్డీవో, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# మహిళా బిల్లు అమలు చారిత్రక నిర్ణయం



ఇబ్రహీంపట్నంలో నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు పట్ల ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మహిళా మోర్చా ప్రతినిధులు

**ఇబ్రహీంపట్నం మండలంలో....**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళాబిల్లును స్వాగతిస్తూ ఇబ్రహీంపట్నం మండల్ మహిళా మోర్చ అధ్యక్షురాలు కంబాలపల్లి శ్వేతారెడ్డి ఆధ్వర్యంలో ప్రదాని నరేంద్రమోది చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృష్యం. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి,నాయిని సత్యనారాయణ,జక్కరవీందర్ రెడ్డి,నర్సింహ్మా రెడ్డి, శ్రీశైలం,మహేందర్ తదితరులున్నారు.

**శంకర్‌పల్లి మండలంలో...**
**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు చేసే బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని బిజెపికి చెందిన పలువురు మహిళా నాయకులు పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు గాయత్రి, జిల్లా ఉపాధ్యక్షురాలు నీలిమ, మండల ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, మిరియాల సుజాత, కార్యవర్గ సభ్యులు బిందు, ఉష, యశోద, పూజ, జ్యోతి, శ్రావణి,వనజ, లావణ్య, స్వప్న, యువశక్తి నేతలు బుధవారం నాడు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. గణేష్ నవరాత్రి పర్వదినాన నరేంద్ర మోడీ దేశంలోని మహిళా మణులందరికి ఎంతో సంతోషకరమైన విషయం చెప్పారని వారు కొనియాడారు.

**ఇన్ముల్‌నర్వ గ్రామంలో ...**
**కొత్తూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఇన్ముల్‌నర్వ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కృషి చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు, బిజెపి షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జీ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాణిక్యం,రమేష్, సాయి గణేష్,మహేష్ తదితరులు పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.... మహిళా సాధికారత, మహిళా అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనేక రకాల కార్యక్రమాలు చేపట్టారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టడం అనేది అందరికి గర్వకారణమన్నారు. మహిళల యొక్క అభివృద్ధి భాగస్వామ్యంతో దేశం అభివృద్ధి ఇంకా వేగవంతంగా జరగాలని, మహిళా సాధికారిత కోసం ఈ బిల్లును ప్రవేశపెట్టిన మోడికి ధన్యవాదాములు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, కిరణ్,శ్రీకాంత్, గణేష్, ప్రశాంత్, రాజు, ఆశోక్, బుచ్చిబాబు, లింగానాయక్ తదితరులు ఉన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో...**
**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 20,(ప్రభాతవార్త):** మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర కెబినెట్ అమోదించడం ఛరిత్రాత్మకమని బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రధాని నరేంద్రమోది చిత్ర పటానికి పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



నరేంద్రమోది చిత్రపటానికి పాలాభిశేకం చేస్తున్న కుర్మయ్య

గతంలో ఎప్పుడు లేని విదంగా మహిళలకు ప్రధాన్యం కల్పించింది నరేంద్రమోది ప్రభుత్వమని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కల్పన, యాదమ్మ, చంద్రమ్మ, సుజాత, పద్మమ్మ, యాదమ్మ, మమత, సురేష్, నర్సింహులు, రాజు, అంజియాదవ్, రవి, భీమయ్య, ప్రభు, గణేష్, యాదయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన



కోట్‌పల్లి ప్రాజెక్టును పరిశీలిస్తున్న అధికారులు

**ధారూర్ సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
గణేష్ నిమజ్జనం సందర్భంగా సిఐ రామకృష్ణ ,తహసీల్దార్ భువనేశ్వర్ బుధవారం కోట్‌పల్లి ప్రాజెక్టును పరిశీలించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రాజెక్టును వచ్చే మార్గంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలాన్నారు.వాళ్లతో పాటు ఎస్ఐ సంతోష్ కుమార్ ,మండల పంచాయతీ అధికారి ఉల్లాఖాన్,విద్యుత్ శాఖ అధికారులు,ఉన్నారు.

### ఆర్థిక సహాయం అందజేసిన వడ్లనంద ఫౌండేషన్

**ధారూర్ సెప్టెంబర్20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన బోయ కృష్ణప్ప అనారోగ్యంతో మృతి చెందాడు.గ్రామస్థులతో విషయం తెలుసుకున్న వడ్ల నందు ఫౌండేషన్ ఛైర్మన్ నందు ఆ కుటుంబానికి 5000ఆర్థిక సాయం గట్టెపల్లి సర్పంచ్ రాజేందర్‌తో బుధవారం పంపించారు.ఈ కుటుంబానికి తను సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

### 20వ రోజుకు చేరిన సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసన



ధర్నాలో పాల్గొన్న సమగ్రశిక్ష ఉద్యోగులు

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల సమగ్రశిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ధర్నా బుధవారంతో 20వ రోజుకు చేరుకుంది. వికారాబాద్ జిల్లా కేంద్రంలో కళ్ళకు గంతలు కట్టుకొని తమ ధర్నా నిరసనను తెలియచేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను అమోదించాలన్నారు.డిమాడ్ల సాధనకోసం ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గోనడం జరిగిందని వారు తెలిపారు.సిఆర్‌పిలు రాందాస్,శంకరయ్య,సీసీఓ ఎండి గౌస్,పిటీఐ వెంకటయ్య,విద్యావతి,ఖాలీల్ తదితరులు పాల్గొన్నారు.

### వినాయక ఉత్సవాలపై నిర్వాహకులకు అవగాహన



సమావేశంలో పాల్గొన్న నిర్వహకులు

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సిఐ రాములు,ఎస్ఐ శంకర్ వినాయక చవితి ఉత్సవాలపై నిర్వహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ కనెక్షన్ల కోసం సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని,నిర్వహకులు వినాయక మండపాల దగ్గర పెద్దగా శబ్ధాలు చేయకుండా డిజే వంటి పరికరాలు వాడరాదన్నారు.నిమర్జనం సమయంలో అవసరమైన జాత్రలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాన్నారు.పండుగ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా అందరూ కూడా కలిసిమెలిసి ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక మండలపాల నిర్వకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం హర్షనీయం

**దౌల్తాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**
చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సావిత్రి అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ మహిళలకు రిజర్వేషన్‌లు కల్పించేందుకు నిర్ణయం తీసుకోవాలని కోరారు. బిల్లుకు లోక్‌సభలో అన్నీ పార్టీలు మద్దతు పలకడం సంతోషదాయకం అన్నారు. బిల్లు ఆమోదంతో మహిళలు రాజకీయ రంగంలో రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

### బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బీఆర్ఎస్ వార్డు సభ్యుడు జనార్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**దౌల్తాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నందారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యుడు జనార్ధన్‌రెడ్డి తండ్రి రాజిరెడ్డి బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పట్నంనరేందర్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ పరంగా అన్నీ విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-ఆరోగ్యమిత్ర ట్రైనీ బాలరాజు,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్

**కుల్కచర్ల సెప్టెంబర్22,ప్రభాతవార్త;**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుశ్మాన్ భారత్ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యమిత్ర ట్రైనీ బాలరాజు,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుశ్మాన్ భారత్‌పై ఏఎన్ఎమ్, అంగన్‌వాడి టీచర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్యమిత్ర ట్రైనీ బాలరాజు,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్

# అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెండి

**- మండల సర్వసభలో ప్రజాప్రతినిధులను కోరిన ఎమ్మెల్యే**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొందుర్గు, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :**
ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులకు సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వ ఆశయాన్ని నేరవేర్చి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సర్వసభ్య సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సభ్యులందరూ వారి వారి గ్రామాలలో నెలకొన్న సమస్యలను వ్రాతపూర్వకంగా వ్రాసి అధికారులకు ఇవ్వాలని వాటి పరిష్కరం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు నిర్మాణంలో ఉన్న పనులను త్వరగా పూర్తియ్యే వరకు కృషి చేసి ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతులు ఇవ్వాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాని ముఖ్యమంత్రి ప్రారంభించటము మనందరి అదృష్టంగా భావించాలని కొనియాడారు. పాఠశాలకు వెళ్లి వచ్చే విద్యార్థుల కోసం అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నల్లా నీరు అందరికి అందేలా, ఎలాంటి అవంతరాలు జరగాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే కృష్ణా జలాలను సర్పంచులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ ఎదిరా రాగమ్మ, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, సింగిల్ విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఈఓఆర్డీ లాలయ్య, సీడీపీఓ నాగమణి, ఎంపీటీలు దేవమ్మ,రాంరెడ్డి,ఇస్తారమ్మ సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

**సంఘవిని పరామర్శించిన ఎమ్మెల్యే**

కొందుక్గు చెందిన కుమారి సంఘవి ఇటీవల హైదరాబాద్‌లోని ఎబీనగర్‌లో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి ఇప్పుడిప్పుడే కొలుకుంటున్న ఆమెనున బుధవారం ఎమ్మెల్యేయ అంజయ్యయాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. నేరస్తునికి సరైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామిచ్చారు. సంఘవి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సంఘవిని పరామర్శించిన వారిలో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఉద్యమ నాయకులు రామగళ్ల సుందర్‌లు తదితరులు ఉన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి**
**-విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**
**-జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్**



ఆగ్రహం వ్యక్తంచేస్తున్న డీపిఓ తరుణ్‌కుమార్

**పెద్దేముల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**
అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ అన్నారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లిలో మురుగు కాలువలు శుభ్రము చేయకపోవడంతో ఈగలు, దోమలు, క్రిమి కీటకాల బారిన పడి గ్రామస్థులు కీళ్ళనొప్పులు, నడుము నొప్పులు తదితర రోగాల బారిన పడ్డారు. సమాచారం తెలుసుకున్న జిల్లా పంచాయతీ అధికారి తరున్ కుమార్ బుదవారం తట్టెపల్లిని సందర్శించారు. తట్టెపల్లి గ్రామంలో వీధులను పరిశీలించి అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మురుగు కాలువలు శుభ్రము చేయకపోవడం, ఎక్కడ పడితే అక్కడ చెత్తచెదారం, మురుగు నీరు నిల్వ ఉండడం చూసి అసహనం వ్యక్తంచేశారు. మురుగు కాలువలు ఎప్పటి కప్పుడు శుభ్రము చేయాలని, విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో తరుణ్ కుమార్ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా గ్రామాలలో రొడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత వేరువేరుగా చేసి పరిశుభ్రతను పాటించాలని అన్నారు. పారిశుద్ధం, హరితహారంపై అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధులలో అలసత్వం వహిస్తే ఎంతటివారైన ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, ఇంచార్జ్ యంపిఓ రమేష్, ఉపాధిహామి ఏపిఓ లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి : డీఎస్పీ నర్సిములు



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ డీఎస్పీ కె.నర్సిములు

**వికారాబాద్,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**
శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని వికారాబాద్ డీఎస్పీ కె.నర్సిములు అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠ మొదలుకుని, నిమజ్జన ముగింపు వరకు మండపాల నిర్వాహకులు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మండపాల ఆర్గనైజర్లు మండపాల వద్ద వాలంటీర్లను నియమించుకుని కాపలాగా ఉండాలన్నారు. మండపంలో విద్యుత్ సౌకర్యం కోసం విద్యుత్ తీగలకు తగిలించడం చేసే ప్రయత్నంలో ప్రమాధాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. నిమజ్జనం రోజున నిమజ్జనానికి గణనాథులను తరలించేటప్పుడు చిన్నారులను వాహనం పైకి ఎక్కించరాదని సూచించారు. భక్తి శ్రద్ధలతో స్వామి వారి ఊరేగింపు కొనసాగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితిలో డీజే లకు అనుమతి లేదని, సౌండ్ బాక్స్‌లకు పోలీసు వారి అనుమతి తీసుకుని 75 డిజబుల్స్ సౌండ్ మించకుండా మండప నిర్వాహకులు సౌండ్ సిస్టమ్స్‌ను అమర్చుకోవాలని తెలిపారు. 75 డిజముల్స్ కంటే సౌండ్ ఏర్పాటు చేసుకుంటే గుండె పోటు వచ్చే ప్రమాధం ఉంటుందని అన్నారు. హృదయ రోగులు, చిన్నారుల ను దృష్టిలో ఉంచుకుని 75 డిజబుల్స్ లోపు సౌండ్ సిస్టమ్‌ను అమర్చుకోవాలని తెలిపారు. ఎవరైన అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వికారాబాద్ సీఐ టంగుటూరు శ్రీను మాట్లాడుతూ, వినాయక ఆర్గనైజర్ల జాబితాను పోలీసు శాఖ సమకూర్చుకోవడం జరిగిందని, ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తే సంబంధిత మండపాల ఆర్గనైజర్‌లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిమజ్జనం రోజున పోలీసు శాఖ వారు సూచించిన రూట్ మ్యాప్ ను అనుసరిస్తూ వినాయక విగ్రహాలను నిమజ్జన స్థలికి తరలించాలని తెలిపారు. పట్టణంలోని ఎంఆర్‌పీ చౌరస్తా నుంచి బీజేఆర్ చౌరస్తా మీదుగా ఎబ్బనూరు చెరువు నిమజ్జన స్థలికి తరలించాలని సూచించారు. దారిలో వినాయక విగ్రహాలకు విద్యుత్ వైర్లు తగలకుండా మండపాల నిర్వాహకులు వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా ఊరేగింపు సాఫీగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. వినాయక ఊరేగింపు, నిమజ్జన స్థలికి వెళ్ళే మార్గంలో రోడ్డు మార్గంలోని గుంతలను పూడ్చేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నిమజ్జన ఉత్సవాలను వీక్షించేందుకు వచ్చే మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతందని హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జాకీర్ అహ్మద్, ఎస్ఐలు అనిత, సత్యనారాయణ రాజు, అన్వేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**-జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి**



కరీంపూర్ గ్రామంలో యూత్ జోడో బూత్ జోడో దోర్‌టూ దోరు కార్యక్రమం ప్రజలతో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పి.నర్సింహరెడ్డి

**కోట్‌పల్లి,సెప్టెంబరు 20,ప్రభాతవార్త :**
వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి.నర్సింహరెడ్డి అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో యూత్ జోడో బూత్ జోడో దోర్‌టూ దోరు కార్యక్రమం నిర్వహించి హైదరాబాద్, వరంగల్ యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమి లేదని అంత కాంగ్రెస్ పార్టీ హయంలో అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు అంటూ దళిత ప్రజలను మోసం చేయడం తప్పా ఇచ్చింది ఏమి లేదని అది కుడా సంబంధిత బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం తప్పా ఇంకేమి లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి ఆర్థిక సాయం వ్యవసాయ కూలీలకురూ.12 వేలు ఆర్థిక సాయం అందివ్వడం జరుగుతుందన్నారు.కుటుంబంలో మహిళకు నెలకు రూ. 2500, ఇవ్వడం జరుగుతుందని అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఇంటి గ్యాస్‌కు రూ.500, వందలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల్లో ఎంతో భరోసా కల్గిందన్నారు. ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు.నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు.దరణీ పోర్టల్ ద్వారా ఎంతో మంది రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారువచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్,మండల యూత్ అధ్యక్షులు అశోక్, సోషల్ మీడియా అనంద్, అనిల్, కరీంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మహబూబ్‌హాలీ,మన్నన్, లాజర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల కోసం హిట్స్ కళాశాలలో విద్యార్థుల ఆందోళన



పూడూరు మండలం ఎన్కెపల్లి హిట్స్ కళాశాలముందు బైఠాయించిన విద్యార్థులు

**పూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఎన్కెపల్లిగ్రామ సమీపంలోని హిట్స్‌బిఈడి అండ్ డైట్ కళాశాలలో విద్యార్థులు ఆందోళనకు దిగారు.అకాడమీ పూర్తి అయ్యి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తూ బుధవారం విద్యార్థులు కళాశాల ముందు బైఠాయించారు.కళాశాలకు నిన్స్పెక్షన్‌కోసం వచ్చిన అధికారులను గేటుముందే అడ్డుకొని నిరసన వ్యక్తం చేస్తూ వాగ్వేవాదానికి దిగారు.తాము కాళాశాల సిబ్బందిమి కామని తనిఖీలసం వచ్చిన అధికారులమని వివరించినా వినిపించుకోలేరు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తాము ఈ కళాశాలలో చదివి రెండు సంవత్సరాలు పూర్తైందని, ఫీజులుకూడా చెల్లించామని వివరించారు.తమకు గురుకులాల్లో మెరిట్ వచ్చి నందున,డిఎస్‌సి నోటిఫికేషన్‌కోసం సర్టిఫికెట్లు అవసరమని తెలిపారు.తమ సర్టిఫికెట్లు ఇవ్వాలని నెలల తరబడి కళాశాల చుట్టూ తిరిగినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఉన్న కళాశాల ప్రిన్సిపాల్‌కు,కళాశాల యాజమాన్యం మధ్య గొడవల కారణంగా సర్టిఫికెట్లు ఇవ్వడంలేదన్న సాకుతో తమ జీవితాలతో కళాశాల యాజమాన్యం ఆడుకోంటోందని ఆరోపించారు.ఇప్పటికైనా కళాశాల యాజమా న్యం తమ సర్టిఫికెట్లు ఇచ్చేంత వరకు కదిలేది లేదని విద్యార్థులు భీష్మించుకు కూర్చుం డడంతో చెన్‌గోముల్ ఎస్ఐ గిరి కల్పించుకొని కళాశాల యాజమాన్యంతో చర్చించారు. శనివారం రోజు విద్యా ర్థులకు సర్టిఫికెట్లను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐకి యాజమాన్యం హామీ ఇవ్వడంతో ఎస్ఐ విద్యార్థులకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.

## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

**పరిగి సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
అనుమానాస్పద స్థితిలో ఓ యువతి మృతి చెందిన సంఘటన బుధవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాఫర్‌పల్లి గ్రామంలో జరిగింది.పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇల్లా ఉన్నాయి...జాఫర్‌పల్లి గ్రామానికి చెందిన పురుగుల నందిని (15) రాత్రి తన ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందింది.మృతురాలి తాత పురుగుల అనంతయ్య అలియాస్ కావలి నరసింహులు మృతురాలి తల్లిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**పూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** అక్రమంగా రేషన్ బియ్యాని తరళిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైన సంఘటన పూడూరు మండలం చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నెగూడలో చోటు చేసుకుంది.ఎస్ఐ గిరి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ గ్రామానికి చెందిన ఎండి జాకీర్‌హుస్సేన్ (35),సంగారెడ్డి జిల్లా మోతిగల్లికి చెందిన మహ్మద్ ఎక్బాల్ (25)అనే వ్యక్తులు మంగళవారం మన్నెగూడనుండి అక్రమంగా ట్రాలీ ఆటోలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న చెన్‌గోముల్ పోలీసులు సదరు వ్యక్తులపై దాడీచేసి పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

**-బిసి కాలనీలో 30లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం**
**-కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్య**



ఆమనగల్లులోని 8వార్డు బీసీ కాలనీలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్య, కమీషనర్ శ్యాంసుందర్

**ఆమనగల్లు, సెప్టెంబర్20, ప్రభాతవార్త:**
ప్రజాసమస్యల పరిష్కరమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఆమనగల్లు మున్సిపాలిటీ 8వవార్డు కౌన్సిలర్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కమటం రాధమ్మ వెంకటయ్య అన్నారు. మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నామని వార్డులో ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కరానికి చొరవ చూపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. టియుఎఫ్ఐడీసీ నిధులు రూ. 30లక్షలతో 340 మీటర్ల పొడవున ఆమనగల్లు మున్సిపాలిటీలోని 8వవార్డులో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణాన్ని బుధవారం కమీషనర్ శ్యాంసుందర్‌తో కలిసి కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య ప్రారంభించారు. భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం రాధమ్మ వెంకటయ్య మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజలు సైతం భాగస్వామ్యులు కావాలన్నారు. 8వవార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. త్రాగునీరు, పారిశుద్ధ్య చర్యలు, మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆమె తెలిపారు. కమీషనర్‌తో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేసి కౌన్సిలర్ రాధమ్మవెంకటయ్యను ప్రశంసించారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రమేశ్ నాయక్, బీఆర్ఎస్ యూత్ నాయకులు దేరంగుల వెంకటేశ్, దేరంగుల గణేశ్, ఖుద్దూస్, కాలనీవాసులు వాటర్‌బాబా, బాలయ్య, కిరణ్, ఎల్లయ్య, శ్రీను, లక్ష్మమ్మ, అలివేలు, జంగమ్మ, గౌసియాబేగం, వెంకటయ్య, అచ్చమ్మ ఉన్నారు.

## అంగన్‌వాడీల,కార్మిక నాయకుల అరెస్ట్



కలెక్టరేట్ వద్ద ధర్నా కోసం వెళుతున్న అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు, కార్మికనాయకులను అడ్డుకుని శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించిన దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కోసం వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లను, హెల్పర్లను, కార్మిక నాయకులను శామీర్‌పేట పోలీసులు దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద అడ్డుకుని శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు పోలీసులు తరలించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లి పరిదిలో ఉన్న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు ధర్నా కోసం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, కార్మికసంఘాల నాయకులు బయలు దేరగ తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దొంగలమైసమ్మ చౌరస్తా సమీపంలో పోలీసులు వారిని అడ్డుకుని వాహనాల్లో శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి టీచర్ల, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించటంలో విఫలమైందని, కలెక్టరేట్ ధర్నా ముట్టడికి వెళుతుండగ పోలీసులు అడ్డుకోవటం అప్రజాస్వామికమని పలువురు కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ టీచర్ల,హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాకు వెళ్తున్న వారిని శామీర్‌పేట పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు నరసింహ, సిఐటియు నాయకులు అశోక్, ఎం.కిష్టప్ప, మరి కొందరు నాయకులు, అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు ఉన్నారు.

## వికలాంగులకు పెన్షన్ 10వేలకు పెంచాలి

**- 39 అంశాలపై వికలాంగుల డిక్లరేషన్ విడుదల**
**- అక్టోబర్ 9న ఛలో హైదరాబాద్ కార్యక్రమం**



డిక్లరేషన్‌ను విడుదల చేస్తున్న వికలాంగుల సంఘం నాయకులు, తదితరులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :**
వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంచాలని రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా 2011 జనాభా లెక్క ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో పురుషులు 1.50 కోట్లు, స్త్రీలు 1.18 కోట్ల మంది వికలాంగులు ఉన్నారు. 2016 ఆర్‌పీడబ్ల్యుడీ చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాల ప్రకారం 10 15 శాతం మంది వికలాంగులు ఉంటారని డబ్ల్యుహెచ్ఓ అంచనా వేసినట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని అంచనా ఉందని, రాష్ట్రంలో 83 పథకాలు కేంద్ర ప్రభుత్వం దిన్ దయాళ్ పునరావాస పథకం ద్వార అమలు చేస్తుందని అన్నారు. 3291 మంది వికలాంగులు మాత్రమే దిన్ దయాల్ పునరావాస పథకంలో లబ్ధిదారులు ఉన్నారు. 5000 మందికి వీల్ ఛైర్స్ పంపిణీ చేశారు, సర్వశిక్షా అభియాన్ ద్వార 12460 మంది లబ్ధి పొందినారన్నారు. డే కేర్ సెంటర్ ద్వార 3750 మంది లబ్ధి జరిగిందన్నారు. వికలాంగుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇతర పథకాల మాదిరిగానే వాటా కూడా వికలాంగుల కోసం కేటాయించాలని వారు డిమాండ్‌చేశారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని వారు కోరారు. 2016 ఆర్పీడీ చట్టం సెక్షన్ 79 ప్రకారం వికలాంగుల కమీషన్ ఏర్పాటుచేసి ఛైర్మన్, సభ్యులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తమ న్యాయపరామైన డిమాండ్లను నేరవేర్చాలని సుమారు 39 అంశాలపై డిక్లరేషన్ తయారు చేశారు. ఈ అంశాల సాధన కోసం రాబోయే నాలుగు నెలల పాటు మండలాల వారిగా ఉద్యమాలు ఉధృతంగా చేయబోతున్నామని, వచ్చే అక్టోబర్ 9న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వికలాంగుల అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి, జిల్లా కార్యదదర్శి జెర్కొని రాజు, జిల్లా సహాయ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండలంలో ఆగమ శాస్త్ర నిపుణులు

**-లింగ బలిజ సంఘం నాయకులు**

**కుల్కచర్ల సెప్టెంబర్20,ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా కుల్కచరకల మండల పరిదిలో ఆగమ శాస్త్రంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మడపతి మణికంఠ స్వామిని కుల్కచర్ల లింగ బలిజ సంఘం నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ మేరకు దేవాదాయ దర్మాదాయ శాఖ అదనపు కమీషనర్ ఎం.డి. కృష్ణవేణి చేతుల మీదుగా విజయ పత్రాన్ని అందజేశారు.ఆయనతో పాటు శ్రీకాంత్ స్వామి,ప్రదీప్‌లకు కూడా ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పల్లెటూరులో పుట్టినా ఆగమ శాస్త్రలో నిపుణత కనబరిచినందుకు గాను మండల లింగ బలిజ సంఘం తరుపున ఆయనకు ప్రత్యేక అభునందనలు తెలియజేశారు.